# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 347 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 13 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను

# ఎట్టి పరిస్థితిలో సహించం



### డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

### మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

### డిఫాల్లర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

### పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలిం చాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందిం చాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉ ఒడాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరిం చారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం

..మిగతా 2లో



## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

### వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

### అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్

### మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**


తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2లో

## అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

### షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

### జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు




**న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని

..మిగతా 2లో

## సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

### ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి

### అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో

..మిగతా 2లో



## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు

# అసెంబ్లీ తీర్మానం

### ప్రస్తుత సంఖ్య ఆధారంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు

### తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తీర్మానం

**చెన్నై, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్..

..మిగతా 2లో

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

### కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ పిటిషన్

### గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

### స్టే విధిస్తూ విచారణను 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యాజ్యంపై గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అయితే 4 వారాలైనా కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టుకు తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌పై

..మిగతా 2లో



## ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి

### తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి


### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి

**హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను

..మిగతా 2లో

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే




**మొదటి పేజీ తరువాయి...**
వాయిదా వేసింది. చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాలి : కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టు న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద దాదాపు రూ.16 వేల కోట్లు పంపిణీ చేశారని, కానీ ఈ పథకాన్ని చట్టసభల్లో ఆమోదింపచేయలేదని తెలిపారు. కేవలం జీవో ద్వారానే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏదైనా పథకం కొనసాగించాలంటే చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాల్సి ఉంటుందని విజయ గోపాల్ వాదించారు. ఈ పిటిషన్‌పై గత నెల 9న విచారణ జరిగిన సందర్భంగా కౌంటర్ దాకలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ : ఈరోజు జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సంక్షేమ కార్యక్రమమని, దీని కింద నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులు లబ్ధి పొందుతున్నారని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు తెలిపారు. వివిధ శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉన్నందున కౌంటర్ దాఖలు చేయడంలో ఆలస్యమైందని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ 4 వారాల గడువు కోరారు. నాలుగు వారాల గడువు ఇచ్చిన హైకోర్టు అప్పటివరకు కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

**మొదటి పేజీ తరువాయి...**
నేడు డీలిమిటేషన్‌పై తీర్మానాలను తీసుకువచ్చింది.
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్‌కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్‌తో నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు. ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్స్‌ను కేంద్రం ముందుంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న 543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు
డిమాండ్లు ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి...**
వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల



కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉ న్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.







# బ్యాంకింగ్ సేవలు కస్టమర్లకు మరింత చేరువ: ఏజీఎం సామ్రాట్

ఖైరతాబాద్, ఆగస్టు 12(నమస్తే ఉదయం)

బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు మరింత చేరువ అవుతూ సేవలను అందిస్తుందని బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సామ్రాట్ తెలిపారు. బుధవారం ఖైరతాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో కస్టమర్ రిలేషన్షిప్ కార్యక్రమాన్ని ఆయన డీజీఎం రోజా రమణి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సామ్రాట్ మాట్లాడుతూ... బ్యాంకింగ్ రంగంలో నూతన టెక్నాలజీ ని వినియోగిస్తూ సేవలను మరింత వేగవంతం చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కస్టమర్లకు అనేక పథకాలను అమలు చేస్తుందని వాటిని ఖాతాదారులకు వివరిస్తూ ఫలితాలు అందేలా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాయప్ప, తదితరులు పాల్గొన్నారు.







## మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

**మొదటి పేజీ తరువాయి...**
నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**మొదటి పేజీ తరువాయి...**
చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.




## సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**
శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

**మొదటి పేజీ తరువాయి...**
మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఢిల్లీలో జరిగింది.

# ఘనంగా కాటేదాన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలు..





### మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ఆశీర్వాదం తీసుకున్న ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఆగస్టు12(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలు బుధవారం బాబుల్ రెడ్డి నగర్‌లోని ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను విద్యుత్ దీపాలు,వివిధ రంగుల కాంతులు,తెరలు,అలంకరణలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.ఈ వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేష్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక్ రెడ్డి వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి,పూలమాల వేసి మిఠాయి తినిపించారు.అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల కష్టాలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ నిజమైన సేవాభావంతో వెంకటేష్ ముందుకు సాగుతున్నారని కొనియాడారు.ఆయన దూరదృష్టి,పట్టుదల,నిజాయితీతో కూడిన నాయకత్వం వల్ల పార్టీకి మరింత బలం చేకూరుతోందని అన్నారు.వెంకటేష్ జీవితంలో ప్రతి రోజు విజయవంతంగా, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న స్ఫూర్తి మరింత బలపడాలని,ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన నిరంతరం ముందుండాలని కోరారు.ప్రజల హృదయాల్లో వెంకటేష్‌కు ఉన్న ప్రత్యేక స్థానం మరింత పెరగాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకలకు ముందు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలోని మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి ఆశీస్సులు అందుకున్నారు.వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా బాబుల్ రెడ్డినగర్ ప్రాంతంలో సందడి నెలకొంది.నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వెంకటేష్‌కు భవిష్యత్తులో మరిన్ని విజయాలు లభించాలని ఆకాంక్షించారు. ఆయన ప్రజా సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# జ్ఞానం, ఏకాగ్రత, నైతికతలతోనే యువతకు ఉన్నత భవిష్యత్తు



యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఉష..



సమావేశానికి హాజరైన విద్యార్థిని, విద్యార్థులు..

### శేరిలింగంపల్లి జూనియర్ కళాశాలలో ఘనంగా 'అంతర్జాతీయ యువజన దినోత్సవం'

### కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య చివుకుల ఉష పిలుపు

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**శేరిలింగంపల్లి ఆగస్టు 12, (నమస్తే ఉదయం)**

యువత జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే జ్ఞానము, ఏకాగ్రత నైతిక విలువలు ఎంతో అవసరమని కేంద్రీయ విశ్వవిద్యాలయం హెల్త్ ఫిజియాలజీ విభాగం ఆచార్య చివుకుల ఉష స్పష్టం చేశారు. బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీహెచ్ ఇఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్" కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో యువజన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీ. రవిందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆచార్య ఉష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2000 సంవత్సరం నుండి ప్రతి ఏటా ఆగస్టు 12న ప్రత్యేక నినాదంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని, ఈ ఏడాది "విభిన్న సందర్భాలలో ఉమ్మడి ఆకాంక్షలు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, విద్య, ఉపాధి, సాంకేతిక ఆర్థిక రంగాలలో వారి ప్రాధాన్యతను గుర్తించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.నేటి యువత సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఏ దేశ ప్రగతికైనా యువశక్తే మూలస్తంభమని ఆచార్య ఉష పేర్కొన్నారు. ఆధునిక కాలంలో వస్తున్న నూతన సాంకేతికతలను అందిపుచ్చుకుని విద్యా, ఉపాధి రంగాల్లో పురోభివృద్ధి సాధించాలన్నారు. అయితే కొంతమంది యువకులు సోషల్ మీడియా, అంతర్జాలంలో సమయాన్ని వృథా చేస్తూ మద్యపానం మాదకద్రవ్యాల వంటి దురలవాట్లకు బానిసలు కావడం విచారకరమన్నారు. భారత్ వంటి అత్యధిక యువశక్తి ఉన్న దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలంటే యువత సరైన దిశలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక ప్రశాంతతకు యోగా, ధ్యానం. ఉపయోగపడుతుందని చెప్పారు. యువత గుణాత్మక విద్యతో పాటు యోగా, ధ్యానం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ ప్రగతిలో యువతను భాగస్వాములను చేసేందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు, పౌర సమాజం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా దురలవాట్లకు దూరంగా ఉంటామని, జాతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములవుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సాధారణంగా 15 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని యువతగా పరిగణిస్తారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మధుసూధనరావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాలం శ్రీను, జనార్దన్ పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చేసిన సేవలు గొప్పవి

**బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**



గ్రంథాలయ పితామహులు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ ద విశ్వవిద్యాలయం డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కె బి ఈశ్వరి తదితరులు

బారత దేశంలో గ్రంధాలయ శాస్త్ర అభివృద్ధికి డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ ఎంతగానో కృషి చేశారని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరి, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం యాకాద్రి లు అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలేడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో బుధవారం గ్రంధ పాలకులు డాక్టర్ ఎస్సీ రవికుమార్ అధ్యక్షతన జాతీయ గ్రంధ పాలకుల దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథలయ శాస్త్ర పితామహుడైన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు, అధ్యాపకుల జీవితాలలో గ్రంధాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రపంచ విజ్ఞానం లబించే ప్రాంతాలు గ్రంధాలయాలు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాయింట్ రిజిస్ట్రార్ డి శివాజీ, నాలేడ్జ్ మేనేజ్ మె ంట్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్న దానం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , వై శ్రీధర్ లు

## రాజేంద్రనగర్ ఈదమ్మ, భూ లక్ష్మమ్మ దేవాలయంలో అన్నదానం

**బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):**

రాజేంద్రనగర్ శ్రీ ఈదమ్మ, శ్రీ భూ లక్ష్మమ్మ దేవాలయంలో బుధవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. బోనాల పండుగ రోజు అమ్మవారికి పోసిన ఓడి బియ్యం తో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్, గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, గోల్కొండ గోషామహల్ ఇం చార్జి వై.శ్రీధర్ లు పాల్గొని ప్రసంగించారు. నగరంతో పాటు శివారు ప్రాంతాలలో బోనాల ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగడానికి సహకరించిన అధికారులు, పోలీసులు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రతి సంవత్సరం బోనాల అనంతరం రాజేంద్రనగర్ లోని శ్రీ ఈదమ్మ, భూ లక్ష్మమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మహేందర్, ఎ స్వర్ణలతారెడ్డి, బొక్క బాల్రెడ్డి, గుడిసె యాదయ్య, బాత్కు శ్రీను, సందీప్ కుమార్, జి బాబురావు, ఈ వేణుగోపాల్, అరుణ్, ఎస్ వెం కటేశ్, నల్లింగ్ రమేశ్, కె శ్రీధర్, ఎం శ్రీనివాస్, వై.గోపాల్, నర్సింహ్మా, జి రాములు, వైరామక్రిష్ణ, కె నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోని నార్మ్‌లో ఈ నెల 19న అగ్రి- మీడియా సమన్వయంపై సదస్సు

**బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ అకాడమి ఈ నెల 19న అగ్రి- మీడియా సమన్వయం అనే అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, మీడియా ప్రతినిధులు, మీడియా రంగంలో పనిచేస్తున్న వారితో సదస్సు నిర్వహించనుంది. నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం నాయకత్వంలో జరుగుతున్న ఈ సదస్సు లో వ్యవసాయ పరిశోదన, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వ విధానాలకు సంబందించిన సమాచారాన్ని సమర్ధవంతంగా, విశ్వసనీయంగా, సమయానుకూలంగా ప్రజలకు చేరవేయడంలో మీడియా పోషించాల్సిన పాత్ర పై చర్చించనున్నారు. ఇప్పటికే ఆ పనిచేస్తున్న మీడియా, పాత్రికేయ రంగాలు మరింత మెరుగైన పద్దతులలో గ్రామీణ రైతాంగం చెంతకు వ్యవసాయ పరిశోధనలు తీసుకువెళ్లి ప్రజలకు ఉపయోగపడే విదంగా వ్యవసాయ రంగం ఉండాలన్నదే నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం ఉద్దేశ్యం. ఈ సదస్సును ఈ నెల 19న ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించనున్నారు.



## ఘనంగా కాటేదాన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలు..

### మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితాఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ల ఆశీర్వాదం తీసుకున్న ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఆగస్టు12(నమస్తే ఉదయం)**



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలు బుధవారం బాబుల్ రెడ్డి నగర్‌లోని ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను విద్యుత్ దీపాలు,వివిధ రంగుల కాంతులు,తెరలు, అలంకరణలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.ఈ వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేష్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక్ రెడ్డి వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి మిఠాయి తినిపించారు.అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల కష్టాలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ నిజమైన సేవాభావంతో వెంకటేష్ ముందుకు సాగుతున్నారని కొనియాడారు.ఆయన దూరదృష్టి,పట్టుదల,నిజాయితీతో కూడిన నాయకత్వం వల్ల పార్టీకి మరింత బలం చేకూరుతోందని అన్నారు.వెంకటేష్ జీవితంలో ప్రతి రోజు విజయవంతంగా, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న స్ఫూర్తి మరింత బలపడాలని,ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన నిరంతరం ముందుండాలని కోరారు.ప్రజల హృదయాల్లో వెంకటేష్‌కు ఉన్న ప్రత్యేక స్థానం మరింత పెరగాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకలకు ముందు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలోని మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితాఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి ఆశీస్సులు అందుకున్నారు.వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా బాబుల్ రెడ్డినగర్ ప్రాంతంలో సందడి నెలకొంది.నాయకులు,కార్యకర్తలు,అభిమానుల మధ్య వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వెంకటేష్‌కు భవిష్యత్తులో మరిన్ని విజయాలు లభించాలని ఆకాంక్షించారు. ఆయన ప్రజా సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు







### మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్ చెరులో ఘనంగా తిరంగా యాత్ర

**పటాన్ చెరు, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని..యువత శక్తిని సక్రమమైన మార్గంలో వినియోగించినప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, యువతలో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో యువజన వికాస సమితి ఆధ్వర్యంలో.. పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన తిరంగా యాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రారంభించారు. జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో పటాన్చెరు వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. విద్య, క్రీడలు, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో యువత రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

డ్రగ్స్ యువత జీవితాలను చిన్నాభిన్నం చేయడంతో పాటు కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని, నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలచుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖతో పాటు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని కోరారు.

**దేశభక్తితో పాటు సామాజిక బాధ్యత అవసరం**

తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని, ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన, మాదక ద్రవ్యాలకు దూరమైన యువతతోనే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన యువజన వికాస సమితి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, బల్వంత్, హమీద్, ధనరాజ్, షకీల్, కొండల్, టింకు, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, యువత, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాటును సమీక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):**

రానున్న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న వేడుకల పై పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.



## దేవాలయ, స్మశాన, క్రీడా మైదానాలకు సంబంధించిన స్థలాలు కేటాయించాలి

**బండ్లగూడ, ఆగస్టు 12(నమస్తే ఉదయం)**

మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా కిస్మత్పూర్ గ్రామానికి చెందిన దేవాలయ, స్మశాన, క్రీడా మైదానాలకు సంబంధించిన స్థలాలు వెళ్తున్న నేపథ్యంలో వాటి స్థానంలో గ్రామంలోని ఉన్న ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ లంకల నిఖిల సంగారెడ్డి ప్రతినిధి సంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు స్పెషల్ గ్రేడ్ జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి రివర్ ఫ్రంట్ పథకంలో భాగంగా చరిత్రాత్మకమైన మల్లన్న దేవాలయ భూములు పోతున్నాయన్నారు.అలాగే గ్రామానికి చెందిన అన్ని కులాల స్మశాన వాటికలు మూసి పరివాహక ప్రాంతంలో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా ఈ స్మశానవాటికలు కనుమరుగు కానున్నట్టు తెలిపారు. అలాగే ప్రతిరోజు వృద్ధులు, మహిళలు, పిల్లలు వాకింగ్ తో పాటు ఆడుకునేందుకు గ్రౌండ్ లు ఉన్నాయని ప్రభుత్వ స్థలాలలో ఉన్న ఈ గ్రౌండ్లు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దేవాలయ నికి సంబంధించిన భూమిని ఎంత తీసుకున్న అంత భూమి తిరిగి ఇవ్వాలన్నారు. అలాగే దేవాలయాన్ని పునర్నిర్మించి అన్ని రంగులతో అభివృద్ధి పరచాలన్నారు.అన్ని వసతులతో గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలంలో అందరి కోసం క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇదే విషయాన్ని వినతి పత్రంలో వివరించినట్టు తెలిపారు.



## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం)**

అమావాస్య సందర్భంగా కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి బుధవారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవం**

అమావాస్య సందర్భంగా పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హోమం, శాంతిహోమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు.





## ఫ్రిజ్లో చెలరేగిన మంటలు..
## అప్రమత్తతో తప్పిన ప్రమాదం

### బాలాజీ నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో అగ్నిప్రమాదం

### సకాలంలో స్పందించిన కాంగ్రెస్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో బుధవారం ఓ ఇంట్లో ఫ్రిడ్జ్ నుంచి మంటలు చెలరేగి స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. బాలాజీ నగర్ కి చెందిన రాంప్రసాద్ ,మానస దంపతులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఫ్రిజ్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామాగ్రికి మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగతో ఇల్లు మొత్తం నిండిపోయింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు సమాచారం అందించడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని దట్టమైన పొగతో పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఆయన ఏమాత్రం వెనకాడకుండా ఇంట్లోకి వెళ్లి మంటలను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం ఫ్రిజ్ ను ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు సెల్ ఫోన్ లలో ఫోటోలు, వీడియో తీస్తూ చూస్తూ ఉండటం కాకుండా సాధ్యమైనంత త్వరగా స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక యువత ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేయాలని కోరారు. సకాలంలో స్పందించి మంటలు అదుపు చేయడంతో పాటు ప్రమాద తీవ్రతను తగ్గించిన గుండ్ల మహేందర్ రెడ్డిని స్థానిక ప్రజలు అభినందించారు. అత్యవసర సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చిన ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులైన ప్రతి ఒక్కరు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు12(నమస్తే ఉదయం)**

అర్హులైన ప్రతి ఒక్కరు కొత్త చేయూత పింఛన్ల కోసం ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని వామన్ పల్లి గ్రామ సర్పంచ్ పర్ణికా కృపాకర్ రెడ్డి అన్నారు. ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామ పంచాయతీలో బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం భూగర్భ జలాల పెంపొందడానికి ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని, రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని, 14 ఏళ్లలోపు పిల్లలను బడులకు పంపించాలని స్పష్టం చేశారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే నర్సన్ దొడి గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఆన్ ఒఆఫ్ అమర్చాలని అధికారులను కోరారు.గ్రామంలో ఉన్న డ్రైనేజీ, రహదారులు , తాగునీటి సమస్యలను గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" భారీ ర్యాలీ





**పటాన్ చెరు, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా సాగుతున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేయాలనే దేశభక్తి సందేశంతో బొల్లారంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బొల్లారం జీహెచ్ఎంసీ 272వ డివిజన్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ భారీ ర్యాలీ అత్యంత వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ జాతీయ జెండాను ఊపి ఈ భారీ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ ర్యాలీలో వివిధ ప్రాంతాలు, మండలాల నుండి వివిధ పాఠశాలలు ,కళాశాలల విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మేధావులతో పాటు సుమారు రెండు వేల మందికి పైగా ప్రజలు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు. దేశ భక్తిని, స్నేహ భావాన్ని పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఈసందర్భంగా పలువురు పేర్కొన్నారు. బొల్లారం హనుమాన్ మందిరం నుండి కొత్త బస్టాండ్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది.